




కెరటం
( సామాన్యుడి ఆయుధం )
న్యూస్
శుక్రవారం 26, జనవరి 2024 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ


# పెండింగ్ పనులు త్వరగా పూర్తి చెయ్యాలి





- సింగరేణి సీఎస్ఆర్ నిధులెక్కడ ?
- రైల్వే పై పార్లమెంట్ లో మాట్లాడతా!
- రైల్వే ఏటీఆర్ నివేదిక ఎందుకివ్వడం లేదు..
- దిశ కమిటీ సమావేశంలో ఎంపీ నామ నాగేశ్వరరావు

**ఖమ్మం / కొత్తగూడెం బ్యూరో, కెరటం న్యూస్:** వివిధ అభివృద్ధి పథకాలకు సంబంధించిన పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు అధికారులను కోరారు. గురువారం జరిగిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దిశ కమిటీ సమావేశంలో ఎంపీ నామ మాట్లాడారు.

**అంబులెన్స్‌లపై ఫోటోలు ఎందుకు తొలగించారు ?**

తాను అందజేసిన ఆరు అంబులెన్సులపై ఉన్న ఫోటోలను ఎందుకు తొలగించారో సమాధానం చెప్పాలని సంబంధిత వైద్యాధికారులను నామ నాగేశ్వరరావు ప్రశ్నించారు. దాదాపు రూ. 1.23 కోట్ల ఖర్చుతో తానే ఈ ఆరు అంబులెన్సులను ప్రజల సౌకర్యాయార్థం ఉచితంగా ఏర్పాటు చేయడం జరిగిందని నామ పేర్కొన్నారు. కానీ తమకు సమాచారం లేకుండానే అంబులెన్సులపై ఉన్న ఫోటోలను ఏకపక్షంగా ఎందుకు తొలగించాల్సి వచ్చిందో చెప్పాలని అడిగారు. మళ్లీ అంబులెన్సులపై ఫోటోల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే వైద్య శాఖలో ఖాళీగా ఉన్న ఏఎన్ఎమ్ , డాక్టర్లు, ఇతర అన్ని రకాల పోస్టులను వెంటనే భర్తీ చేయాలన్నారు. అన్ని పీహెచ్ సీలలో నెలకొన్న సమస్యలన్నింటిని పరిష్కరించాలని నామ వైద్యాధికారులకు సూచించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో వైద్యానికి పెద్ద పీట వేసి, అబ్బురపర్చే అభివృద్ధిని చేయడం జరిగిందని, జిల్లాకో వైద్య కళాశాల ఏర్పాటు చేసి, పెద్ద ఎత్తున వైద్య సీట్లు పెంచిన సంగతి మిగతా 2లో..

## 14వ జాతీయ ఓటర్ దినోత్సవం

లోపలి పేజీల్లో..

## క్రమశిక్షణ.. దక్కిన సత్కారం

### వంగూరు రమేష్‌కు ఉత్తమ బూత్ ఏజెంట్ అవార్డు

- అందజేసిన కాంగ్రెస్ శ్రేణులు

**హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్:** అంకితభావం, క్రమశిక్షణ, నిబద్ధత, పట్టుదల, కాంగ్రెస్ పార్టీపై ఉన్న అభిమానం ఆయనకు రాసస్థాయిలో గుర్తింపు తెచ్చింది... కాంగ్రెస్ పార్టీపై ఉన్న మక్కువ, ప్రేమ ఆయనకు సగౌరవంగా గుర్తింపు దక్కేలా చేసింది. ఖమ్మం జిల్లా చింతకాని మండలం గాంధీనగర్ కాలనీ చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు వంగూరి రమేష్‌కు గురువారం హైదరాబాదులో జరిగిన కాంగ్రెస్ రాష్ట్ర స్థాయి బూత్ లెవెల్ ఏజెంట్స్ కమిటీ సమావేశంలో ఈ అరుదైన సత్కారం దక్కింది. ఇందుకు మిగతా 2లో..



# క్రమశిక్షణ.. దక్కిన సత్కారం

(మొదటిపేజీ తరువాయి..)


సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.. గురువారం హైదరాబాద్‌లో జరిగిన తెలంగాణ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర బూత్ లెవెల్ కమిటీ ఏజెంట్స్ సమావేశంలో చింతకాని మండలంలోని గాంధీనగర్ గ్రామ శాఖ అధ్యక్షుడు వంగూరి రమేష్‌కు ఉత్తమ బూత్ ఏజెంట్‌గా అవార్డు దక్కింది. రాష్ట్ర స్థాయిలో వంగూరి రమణ ఎన్నికైన సందర్భంగా ప్రత్యేకంగా షీల్డ్ అందజేసిన ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాల దుర్గాప్రసాద్, తదితరులు అందజేశారు. కాంగ్రెస్ పార్టీ బూత్ ఏజెంట్లు తదితరులు నాయకులు పాల్గొన్నారు.

## దుమ్ముగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా జాతీయ ఓటర్ దినోత్సవం



**కెరటం న్యూస్ జనవరి 25 దుమ్ముగూడెం :** దుమ్ముగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం జాతీయ ఓటర్ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు ఇంచార్జి ప్రిన్సిపల్ మల్లికార్జున్ అధ్యక్షతన ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ మల్లెల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జాతీయ ఓటర్ దినోత్సవం జరుపుగా ఈ సందర్భంగా విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు. ఓటు హక్కు ఎలా ఉపయోగించుకోవాలి నిజాయితీవంతమైన నాయకులను ఎలా ఎన్నుకోవాలి అనే విషయాలపై ఇంచార్జ్ ప్రిన్సిపల్ విద్యార్థినీ విద్యార్థులకు వివరించారు ఈ కార్యక్రమంలో అధ్యాపక సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## రాష్ట్ర రాజధానికి తరలి వెళ్లిన కాంగ్రెస్ బూత్ స్థాయి నాయకులు



**కెరటం న్యూస్ గార్ల ప్రతినిధి:** హైదరాబాద్ లో గచ్చిబౌలి స్టేడియంలో జరిగే తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ బూత్ స్థాయి కార్యకర్తల సమావేశంలో పాల్గొనేందుకు గురువారం ఉదయం ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య సారథ్యంలో ఇల్లందు నియోజకవర్గంలోని గార్ల మండలం నుండి గార్ల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధనీయాకుల రామా రావు ఆధ్వర్యం లో కాంగ్రెస్ పార్టీ బూత్ స్థాయి నాయకులు ప్రయివేట్ బస్సులో పెద్ద ఎత్తున బయలుదేరారు.

# పెండింగ్ పనులు త్వరగా పూర్తి చెయ్యాలి

(మొదటిపేజీ తరువాయి..)

తెలిసిందేనని అన్నారు.

**రైల్వే అధికారులు సహరించడం లేదు ?**

రైల్వే అధికారుల పనితీరు పట్ల నామ అసహనం వ్యక్తం చేశారు. ప్రతి దిశ కమిటీ సమావేశంలో చెబుతున్నా ఎందుకు అలా చేస్తున్నారో అర్థం కావడం లేదని నామ అసంతృప్తి వ్యక్తం చేశారు. రైల్వే కి సంబంధించి ఏటీఆర్ రిపోర్ట్ ఇవ్వాలని కోరుతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడం పట్ల నామ కొంత అసహనం వ్యక్తం చేశారు. గత సమావేశంలో కూడా ఇదే పరిస్థితి అని, ఇలా ఎందుకు వ్యవహరిస్తున్నారని అన్నారు. సరైన నివేదికలు లేకుండానే కింది స్థాయి అధికారులు సమావేశానికి వస్తున్నారని పేర్కొన్నారు. ఈ విషయమై తాను పార్లమెంట్ సమావేశాల్లో ప్రస్తావిస్తానని స్పష్టం చేశారు. తాను ఎన్నో ఎంతో శ్రమించి సాధించిన భద్రాచలం - కొవ్వూ రు రైల్వే లైన్ సర్వే ఎంత వరకు వచ్చిందని అన్నారు. కోవిడ్ సమయంలో రద్దు చేసిన రైళ్లను ఇంకా ఎందుకు పునరుద్ధరించలేదని రైల్వే వారిని అడిగారు. ఇప్పటికైనా ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని, రద్దు చేసిన రైళ్లను తిరిగి పునరుద్ధరించాలని కోరగా, మూడో లైన్ పూర్తి అయితేనే వాటిని పునరుద్ధరిస్తారని రైల్వే అధికారులు సమాధానం ఇచ్చారు.



**సీఎస్ఆర్ నిధులెక్కడ?**



సింగరేణి సీఎస్ఆర్ నిధులు గురించి తాను పంపిన ప్రతిపాదనలు ఏమయ్యాయని ఎంపీ నామ సింగరేణి అధికారులను ప్రశ్నించారు. నిధులెందుకు విడుదల చేయడం లేదని అన్నారు. ఇప్పటికైనా నిధులు విడుదల చేసి, అభివృద్ధి కి సహకరించాలని కోరారు. బీఎస్ ఎన్ ఎల్ టవర్స్, సిగ్నల్ తదితర సాంకేతిక సమస్యలను ఎప్పటిలోగా పరిష్కరిస్తారో తెలియజేయాలని అధికారులను కోరారు. ఇంకా అజెండాలోని అన్ని అంశాలపైనా ఎంపీ నామ నాగేశ్వరరావు సుదీర్ఘంగా ప్రజా ప్రతినిధులతో కలిసి సమీక్షించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కోరారు. పీఎంజీఎస్ వై కి సంబంధించి పనులు త్వరగా పూర్తి చేసి, ఎంపీ చేత ప్రాంభించాలని పంచాయతీరాజ్ అధికారులను కోరారు. ఇందుకు సంబంధించి ప్రోటోకాల్ను పాటించాలన్నారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్ గురించి సంబంధిత అధికారులను అడిగారు. ఈ సమావేశంలో మహబూబాబాద్ ఎంపీ మాలోత్ కవిత, భద్రాచలం, వైరా ఎమ్మెల్యేలు తెల్లం వెంకట్రావ్, రాందాస్ నాయక్, జెడ్పీ చైర్మన్ కంచర్ల చంద్ర శేఖర్ , ఎంపీపీలు, నామినేటెడ్ సభ్యులు, ప్రజా ప్రతినిధులు, జిల్లా కలెక్టర్ ప్రియాంక అల, అదనపు కలెక్టర్ రాంబాబు, డి ఆర్ డి ఏ పీడీ, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ ఓటర్ దినోత్సవం






**నేలకొండపల్లి కెరటం న్యూస్ జనవరి 25:** జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని గురువారం మండల కేంద్రం లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో, స్థానిక వెలుగు కార్యాలయంలో, మండలంలోని బోదులబండ గ్రామ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులు, ప్రభుత్వ పాఠశాల అధ్యాపకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఓటు యొక్క ప్రాధాన్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కే జమలారెడ్డి, ఎంపీఓ శివ, పంచాయతీ కార్యదర్శి దేవేందర్, నాగరాజు, ఏపీఎం అశోక్ రాణి, ఈజీఎస్ ఏపీవో ఆర్ సునీత, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మినీ అంగన్వాడి వ్యవస్థను రద్దు చేసిన సందర్భంగా దుమ్ముగూడెం అంగన్వాడి ప్రాజెక్టులో విజయోత్సవం

**కెరటం న్యూస్ జనవరి 25 దుమ్ముగూడెం :** తెలంగాణ రాష్ట్రంలో మినీ టీచర్స్ వ్యవస్థను సమూలంగా రద్దు చేస్తూ తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న సందర్భంగా గురువారం దుమ్ముగూడెం ప్రాజెక్టులో మినీ అంగన్వాడి టీచర్లు విజయోత్సవాలు జరుపుకున్నారు ఈ సందర్భంగా ఈ విజయోత్సవంలో ప్రాజెక్టులు సూపర్వైజర్లు ఈ విజయానికి ముందుండి నడిపించిన సిఐటియు జిల్లా సెక్రెటరీ పద్మ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు ఈ సందర్భంగా మినీ అంగన్వాడీలు మాట్లాడుతూ మినీ అంగన్వాడీ వ్యవస్థతో కేంద్రాలను నడిపే క్రమంలో గత అనేక సంవత్సరాలుగా ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొన్నామని టీచర్ పని ఆయా పని తామొక్కరిమే



చేస్తూ చిన్నపిల్లల బాగోగులు చూస్తూ కేవలం ఆయా వేతనాన్ని పొందే వాళ్ళమని ప్రభుత్వ తాజా నిర్ణయంతో మినీ అంగన్వాడి కేంద్రాలన్నీ మెయిన్ అంగన్వాడి కేంద్రాలుగా అప్ గ్రేడ్ అవ్వనున్నా యని దీంతో మా కష్టాలు కొంతమేరకైనా తగ్గుతాయని ఆనందాన్ని వ్యక్తం చేశారు సిఐటియు జిల్లా కార్యదర్శి జి పద్మ మాట్లాడు తూ అంగన్వాడీ వ్యవస్థ రద్దుచేసి మెయిన్ అంగన్వాడీలుగా గుర్తించాలని సిఐటి ఆధ్వర్యంలో అనేక పోరాటాలు చేసామని అనేక సందర్భాలలో విజ్ఞప్తులు చేశామని గత ప్రభుత్వం ఈ సమస్యను పట్టించుకోలేదని నూతనంగా ఏర్పడిన ప్రభుత్వం మినీ అంగన్వాడి వ్యవస్థను రద్దు చేస్తూ మినీ అంగన్వాడీలను మెయిన్ అంగన్వాడీలుగా అప్గ్రేడ్ చేస్తూ నిర్ణయం తీసుకోవడాన్ని స్వాగతిస్తున్నామని ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం సిఐటియు మినీ అంగన్వాడీల పోరాట ఫలితమేనని అన్నారు ఈ కార్యక్రమ%శీ%లో అంగన్వాడి టీచర్లు సూపర్వైజర్ ధనలక్ష్మి సావిత్రి ధనలక్ష్మి, నాగార్జున సహన లు పాల్గొని విజయోత్సవాలు జరుపుకున్నారు.

# మమత మెడికల్ కాలేజీకి శరీరాన్ని దానం చేసిన కర్నాటి కళ్యాణీ



**వైరా, కెరటం న్యూస్ ప్రతినిధి:** ఖమ్మం జిల్లా మధిర పట్టణం శ్రీనగర్ కాలనీ నివాసి కర్నాటి వెంకటరెడ్డి, సుశీల దంపతుల మూడవ కూతురు కర్నాటి కళ్యాణీ (47) ఖమ్మంలోని మమత మెడికల్ కాలేజీకి తన శరీరాన్ని దానం చేశారు. గురువారం కర్నాటి కళ్యాణీ మరణాంతరం తన మొత్తం శరీరాన్ని మమత మెడికల్ కళాశాలకు దానం చేస్తూ అగ్రిమెంట్ పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా కర్నాటి కళ్యాణి మాట్లాడుతూ జీవించి ఉన్నప్పుడే కాదు చనిపోయిన తర్వాత కూడా సమాజానికి ఉపయోగపడాలని తన శరీరాన్ని దానం చేశానని అన్నారు. మార్పు స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు గుడిమెట్ల రజిత మాట్లాడుతూ జీవితం చాలా చిన్నదని, బ్రతికి ఉన్నప్పుడే కాదు మరణించిన తర్వాత కూడా సమాజానికి ఉపయోగపడే విధంగా ఆలోచించడం అభినందనీయం అన్నారు. చనిపోయిన తర్వాత మన శరీరం నిరుపయోగంగా మట్టిలో కలిసిపోవడం కంటే వైద్య పరిశోధనలకు ఉపయోగపడటం భవిష్యత్తు తరాలకు మేలు చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్పు స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు గుడిమెట్ల రజిత, కర్నాటి కళ్యాణీ, డాక్టర్ ఉదయ్, డాక్టర్ కల్పన, ఎడ్వర్, తల్లపురెడ్డి శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# కెరటం దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరించిన గార్ల ఎస్ఐ జీనత్ కుమార్ మరియు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గుండా వెంకట్ రెడ్డి గార్లు

**కెరటం న్యూస్ గార్ల ప్రతినిధి:** ఈరోజు గార్ల మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ఆవరణలో కెరటం డిజిటల్ దినపత్రిక, కెరటం ఛానల్ క్యాలెండర్ ను ఆవిష్కరిస్తున్న గార్ల ఎస్ఐ %చీ%. జీనత్ కుమార్ మరియు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గుండా వెంకట్ రెడ్డి గార్లు... ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కెరటం దినపత్రిక దినదినాభివృద్ధి చెందుతూ ప్రజలకు మరింతగా చేరువ కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాంపురం మాజీ సర్పంచ్ బాదావత్ రవి, గార్ల మండలంలోని పలు రాజకీయ పార్టీల మండల నాయకులు హతిరామ్, గంగావత్ చిట్టిబాబు, బానోత్ శ్రీనివాస్, గుగులోత్ సాయికుమార్, పాక వెంకన్న, కిషన్, తదితరులు ఉన్నారు.

# తిరుమల తిరుపతి కొండపై గార్ల భక్తుల భజన

**కెరటం న్యూస్ గార్ల ప్రతినిధి:**గురువారం మధ్యాహ్నం 1: 30 నిమిషాల నుండి 3 :30 లో వరకు గార్ల మండల రామనామ భజన మండల వారిచే తిరుమల తిరుపతి దేవస్థానంలో అఖండ హరినామ సంకీర్తన వద్ద భజన కార్యక్రమము చేశారు. ఈ కార్యక్రమంలో గార్ల మండలంకు చెందిన భక్తులు మాలోత్ రాములు, జక్కుల పాండురంగారావు, పుల్లఖండం కనకలక్ష్మి, పుల్లగండం రాంబాబు, పుల్లఖండం వరలక్ష్మమ్మ, కంఠం లక్ష్మి బేబీ సరోజిని ఉలగండం కుమారి తదితరులు పాల్గొన్నారు.



రాంపురం గ్రామంలో ప్రమాదవశాత్తు మంటలు అంటుకొని

# గడ్డివాములు దగ్ధం..



**కెరటం న్యూస్ గార్ల ప్రతినిధి:** గార్ల మండలం రాంపురం పరిధిలో సుమారు 10 గంటల సమయంలో ప్రమాదవశాత్తు గడ్డి వాముల నుండి మంటలు వచ్చాయి. ఆ పక్కనే మిర్చి తోటలో పనిచేస్తున్న కూలీలు గమనించి కేకలు వేయడంతో స్థానికులు వచ్చి వాటర్ ట్యాంకర్‌తో నీళ్లు తీసుకువచ్చి మంటలు అర్పుతుండగా ఫైర్ ఇంజన్ కి సమాచారం అందించగా ఫైర్ ఇంజన్ వచ్చి పూర్తి గా మంటలను అదుపులోకి తీసుకువచ్చింది .ఈ రెండు గడ్డివాములు ఇద్దరికీ రైతులకి చెందినవి. రాంపురం గ్రామం కు చెందిన సిరిమర్తి శ్రీను, సిరిమర్తి శ్రీను ఒకే రకమైన పేరు కలిగిన వ్యక్తులకి చెందినవిగా గుర్తించారు. సుమారు లక్షన్నర నష్టం వాటిల్లిందని ఇద్దరు రైతులు చెప్పుకు వచ్చారు. చుట్టూ పక్కల ఇళ్లులు లేకపోవడం తో పెనుప్రమాదం తప్పింది అని స్థానికులు అన్నారు. ఆ రైతులు ఎలాగైనా ప్రభుత్వ ఆదుకోవాలని కోరారు.

# షటిల్ పోటీల విజేతలకు బహుమతులు




**మధిర, కెరటం న్యూస్ ప్రతినిధి:** షటిల్ క్రీడ ఖర్చుతో కూడినదైనప్పటికి మాటూర్ ఉన్నత పాఠశాలకు చెందిన గణితోపాధ్యాయుడు మేడేపల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో బాల బాలికలకు షటిల్ పోటీలు నిర్వహించి సుమారు మూడువేల రూపాయల విలువైన బహుమతులు అందించడం జరిగింది. సుమారు 40 టీమ్స్ సింగిల్స్ డబుల్స్ విభాగంలో పోటీలను స్వయంగా నిర్వహించడమే కాక బహుమతులు కూడా అందించిన మేడేపల్లి శ్రీనివాసరావుకి పాఠశాల హెచ్‌ఎమ్ శ్రీహరి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

**విజేతలు...**

జూనియర్ బాలుర సింగిల్స్ విజేత పుచ్చా డోలాశంకర్, రన్నర్ గా మేడిశెట్టి హర్షవర్ధన్ సీనియర్ బాలుర సింగిల్స్ విజేత మేడిశెట్టి గణేష్, రన్నర్ గా కొట్టె మణికంఠ డబుల్స్ విభాగంలో జూనియర్ విజేత డోలాశంకర్, హర్షవర్ధన్, రన్నర్‌గా పూల జశ్వంత్, వేముల నర్సింహారావు, సీనియర్ బాలుర విభాగంలో విజేత గా గణేష్, బాలికల విభాగంలో జూనియర్ విజేత మేడిశెట్టి వైష్ణవి, రన్నర్ గా ఆళ్ళ అశ్విని, సీనియర్ విభాగంలో విజేతగా సామినేని ఉమామహేశ్వరి, రన్నర్ గా వేముల సిరిచందన, డబల్స్ విభాగంలో విజేతలుగా వేముల సిరిచందన,చిలువేరు జయశ్రీ రన్నర్స్ గా శీలం విష్ణుప్రియ, ముదిగొండ తేజశ్రీ గెలుపొందటం జరిగింది.

# నేడు ఖమ్మంలో తాలీమ్ మస్తాన్ దర్గా ఉర్సు





**ఖమ్మం, జనవరి 25, కెరటం న్యూస్:** ఖమ్మం జిల్లా కేంద్రంలోని వైరా రోడ్డులో గల తాలీమ్ మస్తాన్ దర్గాలో ఘనంగా ఉర్సు మహోత్సవం గురువారం సంధల్, ప్రారంభమైంది... ఉర్సు వేడుక శుక్రవారం జరుగనుందని ఉర్సు నిర్వాహకులు, ముజావర్ షేక్ అక్బర్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. సుమారు 201 సంవత్సరాల నుండి ఈ ఉర్స్ మహోత్సవంను ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తూ, వస్తున్నామని, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారన్నారు.. శుక్రవారం 26వ తేదీ సాయంత్రం ఏడు గంటల ప్రాంతంలో మున్వర్ పేట మసీదు ప్రాంతం ముజావర్ అక్బర్ ఇంటి నుండి జెండా, చాదర్, ఖందిల్ తీసుకొని వైరా రోడ్డులో గల తాలిమ్ మస్తాన్ దర్గాకు తీసుకురావడం జరుగుతుందని ప్రకటించారు. ప్రతిష్టావన చాదర్ సమర్పణ అనంతరం లాంచనంగా ప్రారంభమవుతుందని వివరించారు. కాగా 26వ తేదీన పెద్ద యెత్తున అన్నదాన కార్యక్రమాన్ని రాత్రి 8 గంటలప్రాంతంలో తలపెట్టనున్నట్లూ వివరించారు. కావున భక్తులు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు.. ఖమ్మం నగరంలో ఇలాంటి ఉర్సు కార్యక్రమంను తాము తరతరాలనుంచి నిర్వహిస్తూ వస్తున్నామని నిర్వాహకులు, ముజావర్ షేక్, అక్బర్ వెల్లడించారు.

# ఠాగూర్‌లో ఘనంగా ఓటరు దినోత్సవం




**వైరా, కెరటం న్యూస్ ప్రతినిధి:** స్థానిక ఠాగూర్ విద్యాసంస్థలలోని క్రాంతి జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ఘనంగా ఓటర్ల దినోత్సవాన్ని నిర్వహించారు.ఠాగూర్ విద్యాసంస్థల చైర్మన్ వాసిరెడ్డి సునీత అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కరస్పాండెంట్ సంక్రాంతి రవికుమార్ మాట్లాడుతూ ప్రపంచంలో భారతదేశం అతి పెద్ద ప్రజాస్వామ్య దేశమని ప్రజాస్వామ్యం విజయవంతం కావడానికి ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కు ద్వారా సరైన నాయకుడిని ఎన్నుకోవాలని, డబ్బులకు, ప్రలోభాలకు గురికాకుండా నిష్పక్షపాతంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని అప్పుడే మన ప్రజాస్వామ్య వ్యవస్థ బలపడుతుందని అన్నారు. అనంతరం ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించి భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల చైర్మన్ వాసిరెడ్డి సునీత,డైరెక్టర్ సంక్రాంతి సంయోగిత, ఎన్ ఎస్ ఎస్ పీఓ లింగారావు, కృష్ణారావు,మజీద్,వేణు, నరేందర్ ,చైతన్య తదితరులు పాల్గొన్నారు.

# పలువురికి ఎంపీ నామ పరామర్శ





**ఖమ్మం, జనవరి 25, కెరటం న్యూస్:** బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు గురువారం ఉమ్మడి ఖమ్మం జిల్లాలో విస్తృతంగా పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలు కుటుంబాలను పరామ ర్శించారు. ఖమ్మం రోటరీ నగర్ కు చెందిన తెలంగాణా సాయుధ పోరాట యోధులు, ఎస్టీయూ నాయకులు, రిటైర్డ్ ఎంఈవో బుగ్గినేని భానుప్రసాద్ ఇటీవల మృతి చెందగా వారింటికి వెళ్లి , భానుప్రసాద్ చిత్ర పటానికి పూల మాల వేసి, సంతాపం తెలిపి, నివాలర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఓదార్చి, ధైర్యం చెప్పారు. భానుప్రసాద్ ఆత్మకు శాంతి కలగాలని దైవాన్ని ప్రార్ధించారు. ఈ కార్యక్రమంలో బోడేపూడి విఠల్ , డాక్టర్ పాటిబండ్ల సుదర్శన్ రావు,మిక్కిలినేని నరేందర్, శేఖర్ , చిత్తారు సింహాద్రి యాదవ్, చీకటి రాంబాబు , పాటిబండ్ల వీర వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

**సుజాతనగర్ లో...**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ మండలం పాత అంజనాపురం ఉప సర్పంచ్ చిట్టెమ్మ భర్త తాటి రామచందర్ రావు ఇటీవల మృతి చెందగా , వారింటికి వెళ్లి, మృతుడి చిత్ర పటానికి పూల మాల వేసి , శ్రద్ధాంజలి ఘటించి, సంతాపం తెలిపి, నివాలర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి, ఓదార్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ బత్తుల మానస గారు, బత్తుల రమేష్ గారు, కొత్తగూడెం సొసైటీ ఛైర్మన్ మండే వీర హన్మంతరావు , సర్పంచ్ భూక్యా రవి , మాజీ సర్పంచ్ భూక్యా భద్రు , పోటు కేశవరావు , పోటు రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

**పట్వారీ గూడెంలో**

దమ్మపేట మండలం పట్వారీ గూడెంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు దొడ్డాకుల రాజేశ్వరరావు ను పరామర్శించారు. సత్తుపల్లి మండలం రుద్రాక్షపల్లి లో ఇటీవల దాసరి ప్రసాదరెడ్డి తల్లి చనిపోగా, వారింటికి వెళ్లి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు, జెట్పీటీసీ పైడి వెంకటేశ్వరరావు, పార్టీ సత్తుపల్లి రూరల్ మండల పార్టీ అధ్యక్షులు యాగంటి శ్రీను, జడ్పీటీసీ కూసుపూడి రామారావు,సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ మహేష్, దొడ్డ శంకర్, బాణాల వెంకటేశ్వర్లు, చిత్తారు సింహాద్రి, మారగాని గురవయ్య, వల్లభనేని పవన్, బొంతు సత్యనారాయణ, దేవరపల్లి రాధ ముత్తం వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాకేంద్రంలో జరుగు ఎడ్లబండ్లతో ట్రాక్టర్లతో మోటార్ సైకిల్‌తో జరుగు

# ర్యాలీని జయప్రదం చేయండి

- సంయుక్త కిసాన్ మోర్చా కన్వీనర్ జీ సక్రు

**కెరటం న్యూస్ గార్ల ప్రతినిధి:** కేంద్రంలో అధికారం లో ఉన్న బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక, రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా జనవరి 26వ తేదీన జిల్లా కేంద్రంలో మోటార్ సైకిల్ ఎడ్లబండతో ట్రాక్టర్లతో ర్యాలీ నిర్వహిస్తున్నామని సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కన్వీనర్ జీ సక్రు తెలిపారు గురువారంనాడు సూత్రపు మనోహర్ ఏఐకేఎంఎస్ మండల అధ్యక్షుడుఅధ్యక్షతన స్థానిక న్యూ డెమోక్రసీ గార్ల కార్యాలయంలోసమావేశం జరిగింది, ఈ సమావేశంలో ఏఐకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జి సక్రు పాల్గొని మాట్లాడుతూ రైతులకు స్వామి నాథన్ కమిటీ సిఫార్సుల ప్రకారం రైతులు పెట్టిన పెట్టుబడికి యాభై శాతం కలిపి మద్దతు ధరలు చట్టం చేయాలి. పేద మద్యతరగతి రైతులందరికీ కేంద్ర ప్రభుత్వం రుణమాఫీ చేయాలి,60ఏళ్ళ పైబడిన వారికి పెన్షన్ ఇవ్వాలి, కేంద్ర మంత్రి అజయ్ మిశ్రా ను మంత్రి వర్గం నుండి తొలగించాలి, నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి, కనీస వేతనం 26వేలు ఇవ్వాలని, పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించాలని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలని,ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా 14 రకాల నిత్యావసర వస్తువుల ను అందించాలని,2006 అటవీ హక్కుల




చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని డిమాండ్ చేస్తూ జనవరి 26 వ తేదీన మహబూబాబాద్ జిల్లా మార్కెట్ నుండి కొత్త బస్టాండ్ మీదుగా తాసిల్దార్ కార్యాలయం వరకు ఈ నిరసన ప్రదర్శన ఉంటుంది ఈ ర్యాలీలో అన్ని ప్రజాసంఘాలవారు పాల్గొంటారని తెలియజేస్తున్నాం ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిస్తున్నాం ఈ సమావేశంలో ఏఐకేఎంఎస్ మండల నాయకులు మాలోత్ మానియా సిద్దబోయిన మంగయ్య ఇస్లావత్ బద్రు వాంకుడోత్ సక్రు సర్వయ్య బి మంగీలాల్ సిహెచ్ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## తమ్మినేనిని పరామర్శించిన విజయ రాఘవన్



**ఖమ్మం, జనవరి 25, 2024 (గురువారం):** పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు విజయ రాఘవన్ ఈ రోజు ఉదయం ఏఐజి ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటున్న తమ్మినేని వీరభద్రంను పరామర్శించి ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. కుటుంబ సభ్యులను కలిశారు. విజయ రాఘవన్‌తో పాటు పార్టీ రాష్ట్ర సెక్రటేరియట్ సభ్యులు పోతినేని సుదర్శన్, సీపీఎం ఖమ్మం జిల్లా కమిటి సభ్యులు ఎస్. నవీన్ రెడ్డి, పార్టీ నాయకులు రాయల శ్రీనివాస్, తమ్మినేని వీరభద్రం కుమారుడు సంఘ మిత్ర, కుమార్తె శృతి ఉన్నారు. ఈ సందర్భంగా పార్టీ రాష్ట్ర సెక్రటేరియట్ సభ్యులు పోతినేని సుదర్శన్ తమ్మినేని ఆరోగ్య పరిస్థితిని ఆయనకు వివరించారు. ఆసుపత్రిలో నిన్న తమ్మినేనికి మైనర్ ఆపరేషన్ చేసి గుండె వద్ద పేస్ మేకర్ ఫిక్స్ చేశారని, ప్రస్తుతం వారి ఆరోగ్య పరిస్థితి సాధారణ స్థితికి చేరుకుంటున్నదని అన్నారు. పార్టీ కార్యకర్తలు ఎవరూ ఆందోళన చెందవలసిన అవసరం లేదని, ఇంకా కొద్ది రోజులు విశ్రాంతి తీసుకోవాల్సిన అవసరం ఉన్నందున తమ్మినేని గారిని పరామర్శించడానికి ఎవరూ ఆసుపత్రికి రావద్దని డాక్టర్లు సూచించారని ఆయన తెలిపారు. పార్టీ కార్యకర్తలు అందరూ ఇది గమనంలో ఉంచుకొని సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# సుబాబుల్ రైతులను దోచుకుంటున్న దళారులు

- పదేళ్లుగా పేపరు కంపెనీ పేరుతో దోపిడీ
- సుబాబుల్ టన్ను కొనుగోరుపై రూ. 500 రూపాయలు తగ్గించడం దుర్మార్గం
- సుబాబుల్ రైతులకు టన్నుకు పదివేల రూపాయలు చెల్లించాలి
- బిజెపి అసెంబ్లీ కన్వీనర్ ఏలూరు నాగేశ్వరావు డిమాండ్



**మధిర, జనవరి 25, కెరటం న్యూస్ ప్రతినిధి:** సుబాబుల్, సాగు రైతులు పదేళ్లుగా పేపరు కంపెనీ దళారుల చేతిలో మోసాలకు గురవుతున్నారని బిజెపి అసెంబ్లీ కన్వీనర్ ఏలూరి నాగేశ్వరరావు అన్నారు. గురువారం ఓ ప్రకటన ద్వారా అయన మాట్లాడుతూ, ప్రభుత్వాలు రైతులను కంపెనీల దయా దాక్షిణ్యాలకు వదిలేయడంతో అందినకాడికి దోచుకుంటున్నారని అయన ఆరోపించారు. సుబాబుల్ టన్ను కొనుగోరుపై రూ.500 రూపాయలు తగ్గించడం దుర్మార్గమన్నారు. దీనికి తోడు వ్యాపారులకు లైసెన్సులు ఇవ్వడంతో రోజుకో ధర నిర్ణయించుకుంటూ రైతులను నిలువునా దోచుకుంటున్నారని ఆరోపించారు. ఇప్పుడు టన్ను రూ. 8960 రూపాయలు నిర్ణయించారని, కర్ర కటింగ్,ట్రాక్టర్ కిరాయి పోగా రైతులకు రూ.7000 రావాల్సి ఉండగా రూ.6500లకు మించి రావటం లేదన్నారు. త్వరలో సుబాబు లు, జామాయిల్ రైతాంగ సమస్యలపై రాష్ట్రవ్యాప్తం గా దశలవారీగా ఉద్యమం చేపట్టడానికి రాజకీయా లకతీంగా రైతులు ముందుకు రావాలని నాగేశ్వరరావు పిలుపు నిచ్చారు. సుబాబుల్ పంటలకు కనీస గిట్టుబాటు ధర లేకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ప్రచారంలో సుబాబుల కు గిట్టుబాటు ధర కల్పిస్తామని ఇచ్చిన హామీని తక్షణమే అమలు చేయాలని గిట్టుబాటు ధర పది వేల రూపాయల కల్పించాలని అయన డిమాండ్ చేశారు.